**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేది : 4 నవంబర్, 2020.**

**గౌరవనీయులైన చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ గారికి,**
**ఆంధ్రప్రదేశ్.**

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ గారికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్సీ ఎన్నికలు – టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరు నమోదు తేదీ గడువు పెంచాలని కోరుతూ....**

ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో కృష్ణా – గుంటూరు మరియు తూర్పు గోదావరి – పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గాల పదవీకాలం 29.3.2021తో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వారు ఈ రెండు నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్ల నమోదుకు అక్టోబరు 1 నుండి నవంబరు 6 వరకు గడువు ఇచ్చి వున్నారు.

టీచర్లు తమ ఓటు నమోదు చేసుకోవడానికి ఫారం 19తో పాటు వారి సర్వీసు సర్టిఫికెట్‌ను కూడా జతచేయాల్సి ఉంది. కోవిడ్ –19 కారణంగా రాష్ట్రంలో విద్యా సంస్థలన్నీ నవంబరు 1 వరకు మూతపడిఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నవంబరు 2వ తేది నుండి పున:ప్రారంభమయ్యాయి. ఈ పరిస్థితుల రీత్యా ఇచ్చిన గడువులోపు పూర్తి స్థాయిలో ఓటర్ల నమోదు జరిగేందుకు అవకాశం ఉండదు. కనుక ఈ గడువును నవంబరు 6 నుండి డిసెంబరు 6వ తేదీకి (నెల రోజులు) పొడిగించాలని కోరుతున్నాము.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి